క్లుప్తంగా

ధనకొండ గంగమ్మను దర్శించుకున్న మంత్రి



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

తనకల్లు: కనసానివారిపల్లి వద్ద వెలసిన ధనకొండ గంగమ్మ అమ్మవారిని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. అంతకుముందు ప్రముఖ పారిశ్రామిక వేత్త, వైఎస్సార్ సీపీ నాయకులు ఎంజీ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తలు బోయ శాంతమ్మ, బీఎస్ మక్బూల్ అహ్మద్‌కు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆలయార్చకులు వేదమంత్రోచ్ఛారణతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయం వద్ద కేరళ, చైన్నై కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆలయ చైర్మన్ మారేపల్లి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరం

ధర్మవరం అర్బన్: అరుణాచలం శిల్క్స్ శిరిగొళ్ళ భాస్కర్‌రెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 105 మందికి కంటి పరీక్షలు చేసి 71 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు శీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి బండి నాగేంద్ర తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు చాంద్‌బాషా, నాగార్జున, పీఆర్‌ఓ రాధాకృష్ణ, డాక్టర్ సుబ్బారావు, శ్రీకాంత్‌రెడ్డి, స్టార్ ఖలీల్, సత్రసాల మల్లికార్జున, రమేష్‌బాబు, లక్ష్మీనారాయణ, పోలా ప్రభాకర్, బండ్లపల్లి రంగనాథ్, వైకే శ్రీనివాసులు, ఓపీ ప్రసాద్, రామచంద్రగుప్త, వాసుదేవుడు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పాల పొంగులు



కాటికోటేశ్వరక్షేత్రంలో పాలపొంగులకు తరలివచ్చిన మహిళలు

బత్తలపల్లి : మాఘ మాసం దీక్షలు చేపట్టిన పలువురు మహిళలు నాల్గోవ ఆదివారం ఆలయాల వద్ద భక్తిశ్రద్ధలతో పాల పొంగులు నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామునే దేవాలయాలకు వెళ్లి ప్రదక్షిణలు చేసి, ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం సమీపంలోని ఆలయాల వద్ద కొత్త కుండలో నైవేద్యం చేసి స్వాములకు సమర్పించారు. సంజీవపురం కాటికోటేశ్వరక్షేత్రం, సంఘమేశ్వర క్షేత్రంలోనూ, మాల్యవంతం, రామాపురం, కోడేకండ్లలోని వీరనారాయణస్వామి, డి.చెర్లోపల్లి సిద్ధేశ్వరాలయం, దంపెట్ల చెన్నకేశవాలయం, ముష్ఠూరు, పోట్లమర్రి శివాలయం, గంటాపురం అప్పస్వామి దేవాలయంలోనూ పాల పొంగులు నిర్వహించారు.

బెంగళూరుకు వెళ్లి పింఛన్ అందజేత



జ్యోతికి పింఛన్ అందిస్తున్న వలంటీర్ కాటమయ్య

బత్తలపల్లి : మండల కేంద్రమైన బత్తలపల్లిలోని అంబేడ్కర్ కాలనీకి చెందిన మీనుగ కాశప్ప కుమార్తె జ్యోతి అనారోగ్యంతో బెంగళూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న వలంటీర్ మాతంగి కాటమయ్య ఆదివారం రాత్రి బెంగళూరు వెళ్లి ఆమెకు పింఛన్ రూ.3వేలు అందించారు. కాటమయ్యను ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, సర్పంచు అక్కిం కాశమ్మ, ఉప సర్పంచు కోటి గోపీనాథ్ అభినందించారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీనేత దంపెట్ల శంకర్ ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ నేతకు పరామర్శ



మహేశ్వరరెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

నల్లమాడ: పుల్లగూరపల్లికి చెందిన వైఎస్సార్ సీపీ నేత ఏ.మహేశ్వరరెడ్డి అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం ఇంటివద్ద కోలుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆదివారం మహేశ్వరరెడ్డి ఇంటికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి ఎలా ఉన్నది అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కే.సూర్యనారాయణ, నాయకులు ఏ.శివారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ రంగప్ప, రామప్ప ఉన్నారు.

జగన్ పాలన జనరంజకం

- సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్ మళ్లీ సీఎం కావాలి
- చంద్రబాబును నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరు
- 'వైఎస్సార్ ఆసరా' కార్యక్రమాల్లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



ఎన్పీకుంటలో డ్వాక్రా మహిళలకు మెగా చెక్కు అందిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తదితరులు



గాండ్లపెంటలో ఆసరా ఉత్సవాలకు హాజరైన డ్వాక్రా మహిళలు

కదిరి టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాలకూ ఆమోదయోగ్యంగా జనరంజక పాలన అందిస్తున్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. కదిరి రూరల్ మార్కెట్ యార్డ్‌లో డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా మెగా చెక్కు అందజేశారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు రుణాలు మాఫీ చేస్తానని చెప్పిన చంద్రబాబు మహిళలకు మోసం చేశారన్నారు. సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతల్లో రూరల్ మండలంలోని డ్వాక్రా మహిళలకు రూ.21.19 కోట్ల మొత్తాన్ని అందజేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలి ఉమ్మడి అనంతపురం జిల్లా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్, రూరల్ మండల కన్వీనర్ ప్రకాష్, నాయకులు ఎస్ఎండీ ఇస్మాయిల్, డాక్టర్ బత్తల వెంకటరమణ, వజ్ర భాస్కర్‌రెడ్డి,ఎంపిపి అమర్‌నాథ్‌రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ మేకల సుజాత, ఎంపీడీఓ అంజినప్ప పాల్గొన్నారు.

ఇంకెన్నాళ్లు మోసగిస్తావు బాబూ?

తనకల్లు: చంద్రబాబూ అబద్ధపు హామీలతో ప్రజలను ఇంకెన్నాళ్లు మోసగిస్తావని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రశ్నించారు. ఆదివారం మండ్లిపల్లి మిట్ట వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా ఉత్సవాల్లో భాగంగా మంత్రి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తలు బోయ శాంతమ్మ, మక్బూల్ అహ్మద్‌తో కలిసి మహిళలకు రూ.4.29 కోట్ల మెగా చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల సంక్షేమ కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి మహిళా పక్షపాతిగా మారారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాలకు నాలుగు విడతల్లో దాదాపు రూ.25 వేల కోట్లు పైగా, శ్రీ సత్యసాయి జిల్లాలో రూ.721.62 కోట్లు రుణాలు మాఫీ చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే చెందుతుందన్నారు. 2014 ఎన్నికల్లో 600 తప్పుడు హామీలతో 100 పేజీల మేనిఫెస్టోతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఆ తరువాత ఐదేళ్లపాటు ప్రజలను దారుణంగా మోసం చేశారని గుర్తు చేశారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను రద్దు చేశారన్నారు. రుణమాఫీ చేయకుండా మహిళా సంఘాలను పూర్తిగా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. సాయిబాబా గుడి సమీపంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అంతకుముందు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి మహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు. పారిశ్రామిక వేత్త ఎంజీ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వెన్నుపోటు బాబు మాటలు నమ్మొద్దు

తలుపుల: బిడ్డను ఇచ్చిన మామకు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు మాటలు నమ్మొద్దని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి కుర్లి శివారెడ్డి, సర్పంచ్ అరుణమ్మ ఆధ్వర్యంలో ఆదివారం మంత్రి కుర్లి సచివాలమం, రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఆసరా ఉత్సవాల్లో డ్వాక్రా మహిళలకు మంత్రి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తలు బోయ శాంతమ్మ, బీఎస్ మక్బూల్ అహ్మద్‌తో కలిసి మెగా చెక్కు అందజేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో, అన్నివర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. ఎన్నికల్లో మరో మోసానికి చంద్రబాబు తెరలేపుతారని, ప్రజలు ఆయన మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఇదిలా ఉండగా ఉద్యాన పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని, హంద్రీనీవా కాలువకు నీళ్లు వదలాలని, ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేయాలని నాయకులు మంత్రిని కోరారు. ఎంపీపీ రఫినాయక్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పయాజ్ అహమ్మద్, జోనల్ ఇన్‌చార్జి డీకేబాబు, జెడ్పీటీసీ గిరిధర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ టోపీ రమణ, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు చేసింది శూన్యం

ఎన్పీకుంట: 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు రాష్ట్రానికి చేసింది శూన్యమని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విమర్శించారు. ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో ఆదివారం సాయంత్రం వైఎస్సార్ ఆసరా వారోత్సవాల్లో భాగంగా ఆయన వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తలు బోయ శాంతమ్మ, మక్బూల్ అహ్మద్‌తో కలిసి డ్వాక్రా మహిళలకు రూ.3.61 కోట్ల మెగా చెక్కు అందజేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం పొదుపు సంఘాలను నిర్వీర్యం చేసిందన్నారు. సీఎం వైఎస్ జగన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వైఎస్సార్ కింద డ్వాక్రా రుణాలు మాఫీ చేశారన్నారు. పార్టీ మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, స్థానిక సర్పంచ్ ఆంజినమ్మ, సింగిల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, సీనియర్‌నాయకులు బాలక్రిష్ణనాయుడు, రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా నాయకుడు వైఎస్ జగన్

గాండ్లపెంట: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ప్రజా నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, ఇచ్చిన హామీ అమలు చేయకుండా డ్వాక్రా మహిళలను డీఫాల్టర్‌లుగా నిలబెట్టిన ఘనుడు చంద్రబాబు అని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆదివారం సాయంత్రం వైఎస్సార్ ఆసరా ఉత్సవాల్లో భాగంగా ఆయన పార్టీ సమన్వయకర్తలు బోయ శాంతమ్మ, మక్బూల్ అహ్మద్‌తో కలిసి డ్వాక్రా మహిళలకు రూ.1.99 కోట్ల మెగా చెక్కు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం వైఎస్ జగన్ డ్వాక్రా రుణాలు మాఫీ చేశారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కొనసాగేందుకు వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ రహంతుల్లా, ఎంపీపీ జగన్మోహన్, కన్వీనర్ గజ్జలరవీంద్రారెడ్డి, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, మాజీ జడ్పీటీసీ భాస్కరరెడ్డి, రాష్ట్ర బీసీ డైరెక్టర్ వినితాలక్ష్మీ నరసింహాగౌడ్, వైస్ ఎంపీపీ గంగోజమ్మ, ఎంపీటీసీలు పామిడి ఖమర్‌జహాన్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రవీంద్రనాయక్, సోసైటీ అధ్యక్షుడు ఎస్పీహైదర్‌వలీ,జేసీఎస్ కన్వీనర్ పోరెడ్డిచంద్రశేఖరరె తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే సీఎం జగన్ లక్ష్యం

నల్లచెరువు: మహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని తాటిచర్ల బ్రదర్స్ మైదానంలో ఆదివారం ఆయన పార్టీ సమన్వయకర్తలు బోయ శాంతమ్మ, మక్బూల్ అహ్మద్‌తో కలిసి డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా కింద రూ.4.18 కోట్ల మెగా చెక్కు అందజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్రపటానికి నాయకులు, మహిళలు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో మహిళలకు అధిక ప్రాధాన్యత నిస్తూ మహిళా పక్షపాతిగా సీఎం జగనన్న ముద్ర వేయించుకున్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో చంద్రబాబు ఎల్లో మీడియాను అడ్డు పెట్టుకొని సూపర్ సిక్స్ హామీ పేరుతో ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడన్నారు. ప్రజలు చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు కొండవీటి నాగభూషణ, లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లోకేశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ బసిరెడ్డి అనిత, బసిరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ నాయుడు, మండల కన్వీనర్ బట్టీ హైదర్‌వలి, సర్పంచులు, ఎంపీటీసీలు, జేసీఎస్ మండల కన్వీనర్ షమీవుల్లా, సేవాదల్ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్‌రెడ్డి, జిల్లా రైతు విభాగం కార్యదర్శి వై శ్రీధర్‌రెడ్డి, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మీపతి యాదవ్, టెంపుల్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, కళ్లిపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో ఆరో తరగతి ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పద్మశ్రీ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 31వతేదిలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఏప్రిల్ 21న మోడల్ స్కూల్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు.

ఘనంగా మదరసా వార్షికోత్సవం

కదిరి అర్బన్: కాలేజ్ రోడ్డులో ఉన్న రబ్బానియా మదరసాలో ఆదివారం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా కలిముల్లా మాట్లాడుతూ మదరసాల్లో ఖురాన్ పఠనంతో పాటు మంచి నడవడిక, అలవాట్లు నేర్పుతారని చెప్పారు. అనంతరం మహమ్మద్ ప్రవక్త జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియజేశారు. మదరసాలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హజీ అత్తార్ మహబూబ్‌బాషా, హాజీ జాఫర్‌సాదిక్, అజీమ్, అన్వర్‌బాషా పాల్గొన్నారు.

శివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు

బత్తలపల్లి: బత్తలపల్లి శ్రీలలితా త్రిపుర సుందరీ సమేతా ఓంకారేశ్వర ఆలయంలో ఈ నెల 8వ తేదీన శివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ శాశ్వత ధర్మకర్త, ఏపీ కురుబ కార్పోరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, జెడ్పీటీసీ కోటి సుధ తెలిపారు. ఆదివారం బత్తలపల్లిలో వారు ఆలయ ప్రధాన అర్చకులు కేశవస్వామితో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ శివరాత్రి రోజున ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు స్వామి వారికి సామూహిక రుద్రాభిషేకం ఉంటుందన్నారు. 10.45 నుంచి శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 1 గంట నుంచి అన్నదానం జరుగుతుందన్నారు.

ఆత్మీయ కలయిక

కదిరి అర్బన్: స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలో 1988–89 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎంఈఓ చెన్నక్రిష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి పాఠాలు నేర్పిన గురువులు శివారెడ్డి, క్రిష్ణమూర్తి, మధురాంబ, కుసుమాలను పూలమాల వేసి దుశ్శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు విద్యార్థులు తమ పూర్వ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

వాల్మీకి సంఘం మండల కమిటీ ఎన్నిక

రామగిరి: ఆంధ్రప్రదేశ్ వాల్మీకి సంఘం మండల కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర నాయకుడు జంబో శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం మండలంలోని పెద్దకొండాపురంలో వాల్మీకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడిగా నాగభూషణ, యూత్ కన్వీనర్‌గా కిశోర్, ప్రధాన కార్యదర్శిగా రాజా, కార్యదర్శిగా నరసింహులు, ఈసీ మెంబర్‌గా సురేష్‌ను ఎన్నుకున్నారు. వాల్మీకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

విద్యుత్‌స్తంభాల ఏర్పాటు

కదిరి అర్బన్: చిగురుమానుతండాలో సర్పంచ్ నారాయణ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం విద్యుత్ అధికారులు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. గతంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో తమకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డికి గ్రామస్తులు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మూడు విద్యుత్‌స్తంభాలు మంజూరు చేయించి తండాకు విద్యుత్ సౌకర్యం కల్పించారని సర్పంచ్ పేర్కొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరికలు



కౌన్సిలర్ మాసపల్లి సాయికుమార్ ఆధ్వర్యంలో పార్టీలోకి చేరిన 138 కుటుంబాలు



కౌన్సిలర్ అత్తార్ జిలాన్‌బాషా ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలోకి చేరిన 120 కుటుంబాలు

ధర్మవరం: ధర్మవరంలో వైఎస్సార్‌సీపీలోకి చేరికలు వెల్లువెత్తాయి. మున్సిపల్ పరిధిలోని 9, 10, 11, 12, 13, 14 వార్డుల నుంచి వందలాదిమంది ప్రజలు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. జగన్ వెంటే నడుస్తామని.. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని నినదించారు.



13వ వార్డులో తీర్థాల రమణ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలోకి చేరిన 90 కుటుంబాలు



14వ వార్డుల కౌన్సిలర్ గజ్జలశివ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలోకి చేరిన 64 కుటుంబాలు

పోలియో రహిత సమాజం నిర్మిద్దాం



నల్లమాడ మండలం నల్లసింగయ్యగారిపల్లిలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

నల్లమాడ: పోలియో రహిత సమాజం నిర్మిద్దామని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తెలిపారు. నల్లసింగయ్యగారిపల్లిలోని విలేజ్ హెల్త్ క్లినిక్ కేంద్రంలో ఆదివారం ఎమ్మెల్యే చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ పేదలు కార్పొరేట్ వైద్యం పొందాలన్న సదుద్దేశంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య శ్రీ పరిధిలోని అనేక జబ్బులను చేర్చి వైద్యం ఖర్చు మొత్తాన్ని రూ.25 లక్షలకు పెంచారన్నారు. 0–5 ఏళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించే బాధ్యత తల్లిదండ్రులదేనన్నారు. మండల వైద్యాధికారి డాక్టర్ ఘనేనాయక్, సీహెచ్‌ఓ రామాంజులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పల్స్‌పోలియో కార్యక్రమాన్ని డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎస్వీ కృష్ణారెడ్డి, ఆర్‌బీఎస్‌కే నోడల్ అధికారి డాక్టర్ నివేదిత తనిఖీ చేశారు. 4,680 మంది చిన్నారులకుగాను 4,614 (97.6 శాతం) మందికి పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి తెలిపారు. పెమనకుంటపల్లి తండాలో ఎంపీపీ దుంగావత్ సునీతాబాయి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

ధర్మవరం అర్బన్: పోలియో రహిత సమాజ స్థాపనకు కృషి చేద్దామని మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్ తెలిపారు. పట్టణంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కమిషనర్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇదిలా ఉండగా పట్టణంలో జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న వ్యాక్సినేటర్లు, సిబ్బంది దాదాపు 400 మందికి రోటరీక్లబ్ సభ్యులు భోజన ప్యాకెట్లను సరఫరా చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కంటి వైద్యాధికారి నరసింహులు, రోటరీక్లబ్ అధ్యక్షుడు జయసింహ, కార్యదర్శి నాగభూషణం, కోశాధికారి సుదర్శన్‌గుప్త, సత్రసాల ప్రసన్నకుమార్, సోలిగాళ్ల వెంకటేషులు, రత్నశేఖర్‌రెడ్డి, కొండయ్య, నరేంద్రరెడ్డి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి: ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించి వారి భవిష్యత్తు కాపాడి, సమాజం నుంచి పోలియో మహమ్మారిని తరిమేద్దామని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, మాజీ ఎంపీపీ గుర్రం వనజ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కలు కార్యక్రమాన్ని పరిశీలించారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వై.వెంకటేశ్వరరావు బత్తలపల్లిలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. మండలంలో 3,560 మంది చిన్నారులుండగా వారిలో 3,293 మందికి పోలియో చుక్కలు వేసి 93 శాతం నమోదైందన్నారు. డాక్టర్ విక్రమ్‌రెడ్డి, ధర్మవరం డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ సెలివ్యా, డాక్టర్ చెన్నారెడ్డి, డాక్టర్ తిప్పయ్యలు పర్యవేక్షించారు. వైద్యాధికారులు గంగిరెడ్డి, రామకృష్ణ, సీహెచ్‌ఓ రాజశేఖర్, హెల్త్ సూపర్‌వైజర్లు చంద్రశేఖర్‌రెడ్డి, గౌరమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కోటి నరేష్, కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్, సహకార సంఘం డైరెక్టర్ ఈడిగ కాశప్ప పాల్గొన్నారు.

కదిరి టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హుస్సేన్ ప్రారంభించారు. పట్టణంలోని 54 బూత్‌లు, 4 మొబైల్ టీములు, బస్టాండ్, అంగనవాడీ సెంటర్లతో 98 శాతం చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు ఆయన తెలిపారు.

గాండ్లపెంట: మండల వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో 2,979 మంది చిన్నారులకు గాను 2925 మందికి పల్స్‌పోలియో చుక్కలు వేసినట్ల(98శాతం) వైద్యాధికారులు మహేశ్వరమారుతి, బాబాఫక్రుద్దీన్ తెలిపారు. మిగిలిన రెండు శాతం చిన్నారులకు సోమ, మంగళవారాల్లో ఇంటింటికి తిరిగి వంద శాతం పూర్తి చేయనున్నట్లు చెప్పారు. కాగా పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఎంపీపీ తాతం జగన్మోహన్ గాండ్లపెంట గ్రామ సచివాలయంలో ప్రారంభించారు. సర్పంచ్ రహంతుల్లా,కన్వీనర్ గజ్జలరవీంద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి, పోరెడ్డిచంద్రశేఖరరెడ్డి, ఇక్బాల్, రామాంజులరెడ్డి, పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాడిమర్రి: చిన్నారుల నిండైన జీవితానికి రెండు పోలియో చుక్కలు చాలని ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. పెద్దకోట్ల అంగన్‌వాడీ కేంద్రంలో ఆదివారం ఆయన చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. యూనిసెఫ్ కన్సల్టెన్సీ ఆఫీసర్ డాక్టర్ విక్రంరెడ్డి నార్శింపల్లి, నిడిగల్లు, తాడిమర్రి గ్రామాల్లో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని డీటీసీఓ డాక్టర్ తిప్పయ్య, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ సెల్వియా సాల్మన్, డాక్టర్ చెన్నారెడ్డి తదితర యూనిసెఫ్ బృందంతో కలసి పరిశీలించారు. మండలవ్యాప్తం 2,715మందికిగాను 2,664 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి 98.1 శాతం పూర్తి చేశామని వైద్యాధికారులు హరిత, గోవర్ధన్ నాయుడు తెలిపారు.

ఎన్పీ కుంట: మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతమైందని మండల వైద్యాధికారులు డాక్టర్ ఆసియా, డాక్టర్ ఆనంద్‌వర్ధన్ పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా 4,427 మంది చిన్నారులకు గాను 4389 మందికి పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు.

ముదిగుబ్బ: మండలంలోని కొండగట్టుపల్లి, చెంచుగారిపల్లి, తప్పెటవారిపల్లిలో చేపట్టిన పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఆదివారం జిల్లా వైద్యాధికారి ఎస్వీ కృష్ణారెడ్డి, ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెన్సీ డాక్టర్ విక్రంరెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సెల్వియా, జిల్లా టీబి, లెప్రసీ అధికారి డాక్టర్ తిప్పయ్య పరిశీలించారు. డాక్టర్‌లు నాగేంద్రనాయక్, లక్ష్మీ సిబ్బంది పాల్గొన్నారు.

పుట్టపర్తి: బుక్కపట్నం మండలవ్యాప్తంగా 36 కేంద్రాల్లో ఆదివారం చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యుడు రాజశేఖర్ తెలిపారు. సిద్దరాంపురంలో సర్పంచ్ రమణయ్య చిన్నారులకు పోలీయో చుక్కలు వేశారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వెంకటరెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ రామ్మోహన్‌చౌదరి, సిబ్బంది పాల్గొన్నారు.

నల్లచెరువు: మండల వ్యాప్తంగా ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం జరిగింది. ఎంపీడీఓ రాణెమ్మ మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీంచారు. మండల వ్యాప్తంగా మొదటిరోజు 99 శాతం మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు మండల వైద్యాధికారిణి కల్పనారెడ్డి తెలిపారు.

తలుపుల: మండల కేంద్రంలో ఆదివారం ఎంపీపీ రఫినాయక్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల వ్యాప్తంగా 4,473 మందికి గాను 4419 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారులు అఫ్తాబ్, అశ్రిత తెలిపారు.

శిథిలావస్థలో ఉన్న పోలింగ్ కేంద్రాల మార్పు



మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటశివరామిరెడ్డి

ధర్మవరం అర్బన్: శిథిలావస్థలో ఉన్న పోలింగ్ కేంద్రాలను మారుస్తామని ఆర్డీఓ వెంకట శివ రామిరెడ్డి తెలిపారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆదివారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లు ద్వారా ఇప్పటికే పారదర్శకతతో ఓటర్ల జాబితాను తయారు చేశామన్నారు. రేషనలైజేషన్ ద్వారా స్కూల్ బిల్డింగ్‌ల మార్పు, ప్రతి పోలింగ్ బూత్‌లో 1,500 మంది ఓటర్లు అంతకన్నా ఎక్కువ ఉంటే మరొక పోలింగ్ బూత్ ఏర్పాటు చేయిస్తామన్నారు. తాడిమర్రి మండలం పెద్దకోట్ల, ముదిగుబ్బ మండలం రామస్వామితండా, బత్తలపల్లి మండలం అనంతసాగరం, ధర్మవరం మండలం తుంపర్తి గ్రామాలను లోకేషన్ మార్పులుగా గుర్తించామని తెలిపారు.

ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు

రామగిరి: మండలంలోని నసనకోట సమీపంలో ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే అమ్మ వారిని వివిధ రంగుల ప్రత్యేక పూలతో అలంకరించారు. ఉమ్మడి జిల్లా వాసులు, కర్ణాటక నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజలు చేయించారు. దేవతకు కానుకలు సమర్పించారు.